**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.01.02.2022**

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి క్రొత్త ట్రాఫిక్ బ్యారికేడ్లను సమకూర్చిన కెనరా బ్యాంక్ యాజమాన్యం వారిని అభినందించి బ్యారికేడ్లను ప్రారంభించిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, వివిధ ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కొరకు మరియు రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పలు సంస్థాగతమైన చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడంలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమేరాలను పునరుద్ధరించి ట్రాఫిక్‌లో గణనీయమైన మార్పు తీసుకుని వచ్చి బ్యారికేడ్ల ద్వారా వినూత్నమైన అవగాహన కల్గించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో కెనరా బ్యాంక్ యాజమాన్యం వారు విజయవాడ నగర పోలీస్‌శాఖకు వివిధ వినూత్న హంగుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ **ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం ప్రమాదాలను అరికడదాం, వేగం వద్దు ప్రాణం ముద్దు, హెల్మెట్ ధరించండి రక్షణ పొందండి, వేగం కన్నా ప్రాణం మిన్న, అతి వేగం ప్రమాదానికి మూలం, సిగ్నల్ గమనించు వేగం తగ్గించు, రోడ్డుమీద నిలపకు నీ వాహనం నీ వెనుక వచ్చే వారికి అది శాపం, రాంగ్ రూట్లో రాకు ట్రాఫిక్‌కు అంతరాయం చేయకు, మద్యం సేవించి ప్రయాణం మారో లోకానికి ప్రయాణం, హెల్మెట్ ధరించండి ప్రమాదాలు నివారించండి, పరధ్యానంతో డ్రైవ్ చేయకు ప్రమాదానికి గురి కాకు, కుటుంబంలో నలుగురు సుఖజీవనం ఆటోలో నలుగురు సుఖప్రయాణం, దిక్కులు చూడకు డ్రైవర్ అన్న ప్రయాణంలో చుట్టు ప్రమాదం ఉన్నదన్న, బైక్ మీద ఒకరు ముద్దు ఇద్దరు హద్దు ముగ్గురు వద్దు, అతి వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు, నడిపేటపుడు సెల్లు జీవితం పై ఆశలు చెల్లు, నడిచే వాడు రహదారికి రాజు అతనికి ఇవ్వాలి దారి రోజు, వేగం కన్నా ప్రాణం మిన్నా** అని తెలుపుతూ 50 ట్రాఫిక్ బ్యారికేడ్లను స్వచ్ఛందంగా బహుకరించగా వాటిని ది.01.02.2022వ తేదీన పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ యాజమాన్యం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నగర పోలీస్‌శాఖకు తోడ్పాటు నందించిన ఆంధ్రప్రదేశ్ కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ శ్రీమతి కె.కళ్యాణి గారిని, కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ శ్రీ సాంబశివరావులకు కృతజ్ఞతలు తెలియజేసి వారిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

విజయవాడ నగరంలో నిత్యం రద్దీగా ఉండే ట్రాఫిక్‌కు సంబంధించి రోడ్లుమీద అన్ని రహదారులలోని ముఖ్యమైన కూడళ్ళ వద్ద ట్రాఫిక్ నియంత్రించడానికి మరీ ముఖ్యంగా దసరా, భవానీ దీక్షలు, శివరాత్రి, వి.ఐ.పి/వి.వి.ఐ.పి వంటి బందోబస్తుల సమయంలో బ్యారికేడ్‌లను ఉపయోగించి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కల్గించకుండా నియంత్రించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ కె.బాబురావు, ఐ.పి.ఎస్., ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ టి.సర్కార్, ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ జి.శ్రీనివాసరావు గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.వి.ఎస్.మూర్తి గారు, బ్యారికేడ్‌లను పోలీస్ వారికి ఇవ్వడంలో సహకారం అందించిన శ్రీ సుధీర్ గారు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

--xx--